**RELEASED FROM**

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202, Fax : 0866-2577203.

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,

తేదీ : 26 జులై, 2019.

సిపిఐ, సిపిఐ(యం) రాష్ట్ర నాయకుల సమావేశం ఈరోజు సాయంత్రం సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జె.వి.సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు లు పాల్గొన్నారు. సమావేశం విడుదల చేసిన ఈ క్రింది ప్రకటనను ప్రచురణార్థం పంపుతున్నాము.

## రాష్ట్రానికి కేంద్రం రాయితీల నిరాకరణపై ఖండన

రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, రాయితీలను నిరాకరిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్ర ప్రదేశ్ కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

గత ఐదేళ్ళుగా ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన రాయితీలను ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న మోడీ సర్కారు మరోసారి తన నైజాన్ని చాటుకుంది. తాజాగా ప్రత్యేక హోదా, దానికి సంబంధించి రాయితీలను నిరాకరిస్తూ పార్లమెంటులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పేర్కొనడం తెలుగు ప్రజలను దగా చేయడమే. రాష్ట్రానికి రావాల్సిన రాయితీలలో కేంద్ర ప్రభుత్వం ఒక్కోదానికి మంగళం పాడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీల సాధన కోసం అన్ని పార్టీలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాము.

## గోదావరి నదీ జలాల వినియోగంపై

గోదావరి నదీ జలాలను రెండు తెలుగు రాష్ట్రాలు వినియోగించుకోవడంపై గత రెండు రోజులుగా అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా అందరి సహకారం తీసుకోవాలని కోరుతున్నాము. జలాల వినియోగం దీర్ఘ కాలిక ప్రయోజనాలతో కూడుకున్నది. ఎట్టి పరిస్థితుల్లోను రాష్ట్రానికి ఉన్న హక్కులను వదులుకోరాదు. నదీ జలాల పంపిణీపై సమగ్రంగా చర్చించిన తరువాతే తెలంగాణాతో అవగాహన చేసుకోవడం మంచిది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం జరపాలని అదే విధంగా సాగునీటి రంగ నిపుణులు, రైతు సంఘాలు, మేధావులతో చర్చించాలని కోరుతున్నాము.

(జె. ప్రభాకర్)

ఆఫీసు కార్యదర్శి

సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ